RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి92 పేజీలు 04మంగళవారం16 సెప్టెంబర్2025



# మేడారం చరిత్రను విశ్వవ్యాప్తం చేస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ వెయ్యేండ్ల చరిత్ర గల మేడారం దేవాలయ విశిష్టత మరో వెయ్యండ్లపాటు వెలుగొందేలా అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఆమేరకు మేడారం దేవాలయ కీర్తిని, గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసేలా అభివృద్ధి పనులు చేపడతామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి దనసరి సీతక్క వెల్లడిరచారు.అభివృద్ధి పనులు పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాల ప్రకారమే జరుగుతాయని, డిజైన్ రూపకల్పన కూడా పూజారులు, స్థానికుల అభిప్రాయం మేరకే రూపొందిస్తామని చెప్పారు. ప్రజా ప్రతినిధిగా 20 ఏళ్లపాటు సమ్మక్క సారలమ్మ తల్లులకు సేవ చేశానని, ఈసారి మేడారం సమ్మక్క-సారలమ్మ తల్లులకు మంత్రిగా సేవ చేసే అదృష్టం దక్కిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి తల్లులపై ఎంతో నమ్మకం ఉందని, వారి తల్లుల దీవెనలతో ఇక్కడినుంచి పాదయాత్ర చేసి తాను అధికారంలోకి వచ్చినట్టు సీఎం ఎన్నోసార్లు చెప్పారని తెలిపారు



# డిఎస్సిలో 15,941 మంది ఎంపిక

మన సాక్షి గొంతుక డెస్క్ మెగా డిఎస్సి-2025లో ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఏపీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.16,347 పోస్టులకు విడుదల చేసిన ఈ నోటిఫికేషన్‌లో 15,941 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసింది. 406 ఖాళీలు సంబంధిత కమ్యూనిటీలో అర్హత పొందిన అభ్యర్థులు అందుబాటులో లేకపోవడంతో భర్తీ కాలేదని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ వెల్లడించారు.

# 17 నుంచి ఆరోగ్య శ్రీ సేవలు బంద్ ?

మన సాక్షి గొంతుక డెస్క్ 17 నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిపి వేయాలని ప్రయివేటు ఆస్పత్రులు నిర్ణయించాయి.వందల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించని కారణంగా ఆరోగ్య సేవలు నిలిపి వేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.అయితే అధికారికంగా ప్రకటన విడుదల కాలేదు

# ప్రభుత్వం చర్చలు సఫలం



మన సాక్షి గొంతుక డెస్క్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలనే డిమాండ్‌తో సమ్మెకు దిగిన ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు ఎట్టకేలకు ఫలప్రదమయ్యాయి. ఇప్పటికే టోకెన్లు విడుదల చేసిన మొత్తంలో రూ.600 కోట్లు వీలైనంత త్వరగా విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. మిగిలిన బకాయిలను భవిష్యత్తులో చెల్లిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

# జూబ్లీహిల్స్ నుండి గులాబీ జైత్రయాత్ర




మన సాక్షి గొంతుక డెస్క్ ప్రజలపై ప్రేమ ఉంటే వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలకు మంత్రులు పోవాలే కానీ... ఉప ఎన్నికల ప్రచారంలో తిరగొద్దని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని తెలంగాణలోని ప్రతీ ఒక్కరు కోరుకుంటున్నారన్న కేటీఆర్... గులాబీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ ఉపఎన్నికతోనే మొదలవ్వాలన్నారు. పీజేఆర్, కేసీఆర్ పోరాట స్ఫూర్తితో బీఆర్ఎస్ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే వారి ఇంటిని కూల్చివేసేందుకు పర్మిషన్ ఇచ్చినట్టే అన్న విషయాన్ని ప్రజలకు తెలియచేయాలని కార్యకర్తలకు సూచించారు.

# తప్పు జరిగితే సర్ ప్రక్రియనే రద్దు చేస్తం



మన సాక్షి గొంతుక డెస్క్ బీహార్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ డ్రైవ్?లో కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగితే మొత్తం సర్ ప్రక్రియను రద్దు చేస్తామని ఈసీని హెచ్చరించింది దేశ సర్వోన్నత న్యాయస్థానం. సర్?కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సోమవారం (సెప్టెంబర్ 15) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది.

# త్వరలో కాంగ్రెస్ కమిటీల నియామకం

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులకు శుభవార్త. చాలా కాలంగా ఎదురుచూస్తున్న జిల్లా కాంగ్రెస్ కమిటీల నియామకం తుది దశకు చేరుకుంది. మరో రెండు మూడు రోజుల్లో డీసీసీ కమిటీలను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జీలు, డీసీసీ అధ్యక్షులతో చర్చలు జరుపుతున్నారు.స్థానిక నాయకుల ఆమోదంతో పాటు ఏఐసీసీ సూచనల మేరకు జిల్లా కమిటీలను కూర్పు చేస్తున్నట్లు సమాచారం. కమిటీల ఎంపికలో ఎలాంటి విభేదాలు రాకుండా, మహేశ్ కుమార్ గౌడ్ మరోసారి నాయకులతో చివరి దశ చర్చలు జరుపుతున్నారు



మన సాక్షి
గొంతుక

మంగళవారం16
సెప్టెంబర్2025

# ఇంకా ఎన్ని రోజులు ఈ యూరియా కష్టాలు...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 15 హైదరాబాద్ ఇంకెన్నాళ్లు ఈ యూరియా కష్టాలు అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సోమవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ.వ్యవసాయాన్ని ధ్వంసం చేయడమే కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వ యొక్క లక్ష్యంగా కనిపిస్తుందని గత రెండు సంవత్సరాల క్రితం మూడు నల్ల చట్టాలు తెచ్చి వ్యవసాయాన్ని కార్పొరేటీ కరణ చేసేందుకు విఫలయ యత్నం చేశారని, కేంద్ర ప్రభుత్వం ఆనాడు చేసిన దుర్మార్గమైన ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు సుమారు 500 రోజులు నిరవధిక సమ్మె చేసి600 మంది పైగా రైతులు ఆత్మ బలిదానం చేస్తే రైతాంగానికి క్షమాపణ చెప్పి నల్ల చట్టాలు ఉపసంహరించుకున్న నీచ చరిత్ర ఎన్డీఏ కూటమిది అన్నారు ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రానికి యూరియా సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, యూరియా కోసం అన్నదాత రైతన్న అరిగోస పడుతున్నాడని రాష్ట్రంలోని బిజెపి నేతలు చోద్యం చూస్తున్నారు తప్ప కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి యూరియా తెచ్చే పరిస్థితి కనిపించడం లేదని, ఇప్పటికైనా రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి యూరియా తేవడమా లేదా తమ పదవు లకు రాజీనామా చేయడమా అనేది తేల్చుకోవాలని ఆయన అన్నారు.పండించిన పంటకుగిట్టుబాటు ధరను చట్టబద్ధత చేయలేని అసమర్థ ప్రభుత్వానికి.... రైతా%శీ%గానికి సరిపడా యూరియా సరఫరా చేయలేని ప్రభుత్వానికి పాలించే హక్కుఉన్నదా అని ఆయన ప్రశ్నించారు.ధర్నా నిర్వహించిన అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు.కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి నేరేడుచర్ల పట్టణ మాజీ కార్యదర్శి ముత్యాల భాస్కర్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమత్రాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికే భరత్, ఎస్.కె మదార్ బుద్ధా సంతోష్ లక్ష్మణరావు బత్తుల నగేష్ వెంకటయ్య రామయ్య విజయలక్ష్మి పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల సంఘం మండల్ చైర్మన్ గా రవీందర్ రెడ్డి



సెప్టెంబర్15మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన నోముల రవిందర్ రెడ్డిను జాతీయ మానవ హక్కుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల చైర్మన్ గా నియమిస్తూ జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు,ఈ సందర్భంగా నోముల రవిందర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు ఎండి యాసీన్ కి,రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డి కి జిల్లా అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,భారత దేశంలో మానవ హక్కులను పరిరక్షించడానికి ఏర్పాటైన సంఘమే మానవ హక్కుల సంఘం అని అన్నారు,ప్రజలకు సంపూర్ణ రక్షణ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని కోరారు,జిల్లాలో మానవ హక్కుల సంఘం బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ మన్నె పద్మారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు,రామన్నపేట మండల చైర్మన్ దాసరి బుచ్చిరెడ్డి,జిల్లా నాయకులు పల్ల జితేందర్ రెడ్డి,దేవిరెడ్డి సత్తిరెడ్డి,గుర్రం మల్లేష్,నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు,

# సి ఎస్ ఐ ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్ కానుక



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు సి ఎస్ ఐ ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్ కానుకగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు, అందులో భాగంగా ముస్తాబాద్ మండలం బంధానకల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 33 సైకిల్ లను ఈ రోజు పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా బీజేపీ మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్ ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ సార్ మాజీ మండల అధ్యక్షులు కస్తూరి కార్తీక్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బుచ్చెల్లి మహేశ్వరి శక్తి కేంద్రం ఇన్చార్జి రాజు బూత్ అధ్యక్షులు అగ్రహారం శేఖర్ చల్ల శ్రీకర్ పడిగే మహేష్ సీనియర్ నాయకులు కస్తూరి గాల్ రెడ్డి కరెడ్ల రమేష్ రెడ్డి తుపాకుల రవీందర్ గౌడ్ గడ్డం శ్రీనివాస్ గౌడ్ పాతూరి రామిరెడ్డి నవీన్ శ్రీకాంత్ శ్రీనివాస్ శేఖర్ తిరుమలేష్ వంశీ తదితర నాయకులు పాల్గొన్నారు

# పిల్లలకు తిథి భోజనాలు

## గౌరారం శ్రీనివాస్ ఇజ్జగిరి శ్రీనివాస్



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగరం గ్రామంలో ఎంపీ యుపిఎస్ బడిలో చదువుతున్నటువంటి స్కూల్ పిల్లలకు తిథి భోజనాలు ఏర్పాటు చేసిన గౌరారం శ్రీనివాస్ ఇజ్జగిరి శ్రీనివాస్,అనంతరం మాట్లాడుతూ మేము కూడా ఈ స్కూలుకు వచ్చి విద్యాబుద్ధులు నేర్చుకున్న,విద్యార్థులమే అని అన్నారు, నేటి విద్యార్థులు రేపటి సైంటిస్టులు,కలెక్టర్లు, పోలీసులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు,క్రీడాకారులని అలాగే స్కూలు విద్యార్థులకు పై చదువులు మంచిగా చదువుకొని ఉన్నతమైన శిఖరాన్ని అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోస్కూలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ యువకులు ఇతరులు పాల్గొన్నారు



# టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ కు అభినందనల వెల్లువ..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 15 హైదరాబాద్ తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాదులోని తన నివాసంలో సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ పిసిసి అధ్యక్షుడిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య కాసేపు చర్చ జరిగింది పార్టీ బలోపేతం స్థానిక ఎన్నికలు దిశగా ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలో అభ్యర్థుల గెలుపు కోసం ఈ విధంగా ముందు పోవాలనే విషయంపై ఇరువురు చర్చించుకున్నారు. సంవత్సర కాలంగా పార్టీ బలోపేతం దిశగా మహేష్ కుమార్ గౌడ్ తీసుకుంటున్న నిర్ణయాలు కృషి ప్రశంసనీయమని పోన్నం ప్రభాకర్ అన్నారు. పార్టీకి మరింత బలాన్ని చేకూర్చేలా ఆయన నేతృత్వంలో కార్యకలాపాలు కొనసాగుతాయని పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నంతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహా నగరాన్ని పట్టించుకునే నాథుడే లేడు..కేటీఆర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 15 హైదరాబాద్ మహానగరాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడని మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కూకట్ పల్లిలో జరిగిన హత్యలు చందానగర్ లో పట్ట పగలే బంగారం షాపులో దొంగతనం జరిగింది. నగరవ్యాప్తంగా క్రైమ్ రేట్ 41 శాతం పెరిగింది. లా అండ్ ఆర్డర్ పూర్తిగా రాష్ట్రవ్యాప్తంగా అదుపు తప్పింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలయ్యాక ఇప్పుడు పలకరిస్తున్న ఒక్క మంత్రి కూడా మీకు కనబడరని ఎన్నటికైనా హైదరాబాద్ ప్రజల కష్టాలపై పోరాడేది పట్టించుకునేది భారతీయ రాష్ట్ర సమితేనని కేటీఆర్ అన్నారు. ఆదివారం కురిసిన వర్షాలకు హైదరాబాదులో ముగ్గురు యువకులు గల్లంతైన ఘటనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు ప్రభుత్వ నిర్లక్ష్యంతో ముగ్గురు చనిపోయారని ఒక్క మంత్రి లేడు ఒక ఎమ్మెల్యే లేరు హైదరాబాద్ గురించి అడిగే వారు లేరు పట్టించుకునే వారు లేరు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం ముగ్గురు మంత్రులను పెట్టారు కానీ వరదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం ఒక మంత్రిని కూడా పెట్టలేకపోయారు ప్రజల బాగోగులు వీరికి పట్టవా అని ఆయన ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముందు కొత్త వేష ధారణతో ముందుకు వచ్చి ఎన్నికలయ్యాక ఆ కాస్త కూడా పట్టించుకోని నాథుడు ఉండడని ఆయన హీత బోధ చేశారు. రాష్ట్రం వరదలతో అతలాకుతలమవుతుంటే రైతులను గాని నగరాన్ని గాని పలకరించిన నాథుడు లేడు అని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.

# బోయిన్ పల్లి మేధా స్కూల్ సీజ్...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 15 హైదరాబాద్ బోయిన్ పల్లి లోని మేధా స్కూలు ను అధికారులు సీజ్ చేశారు. ఈ పాఠశాలలో పెద్ద ఎత్తున డ్రగ్స్ పట్టుబడడంతో అధికారులు చర్యలు తీసుకున్నట్లు ఎం ఈ ఓ హరి చందన్ మీడియాకు వెల్లడించారు. కాగా ఇదే స్కూల్లో చదువుతున్న సుమారు 63 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన స్పష్టం చేస్తూ ఆ విద్యార్థులను సమీపంలోని తల్లిదండ్రులు ఎంచుకున్న ప్రైవేట్ పాఠశాలలో వారి తల్లిదండ్రుల ఇష్టానుసారం చేర్పించి వారి బాధ్యతను తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ డ్రగ్స్ పెద్ద ఎత్తున పట్టుబడిన మేధా స్కూలు అధికారుల నిర్ణయం ప్రకారం సీజ్ చేశామని తదుపరి విచారణ పోలీసుల ఆధ్వర్యంలో తెలుస్తుందని ఆయన అన్నారు.

# పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటాం..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 15 హైదరాబాద్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి , చేయూత పింఛన్ దారుల హక్కుల పోరాట సమితి మరియు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలం తహసిల్దార్ కార్యాలయం ముట్టడి జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ ఈ దేశంలో మానవత్వం లేని ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న పది లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు ఇచ్చిన కార్యచరణలో భాగంగా ఈరోజు ఆత్మకూర్ మండల తహశీల్దార్ కార్యాలయం ముట్టడి వికలాంగులు మరియు చేయూత పెన్షన్ తీసుకునే వందల మందితో ముట్టడించామని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డి గారు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు లేనిపక్షంలో ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. మరియు పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్కు అనుకూలంగా ఒక్క ఓటు కూడా వేయరని హెచ్చరించారు ఇప్పటికైన ముఖ్యమంత్రి మొండి వైఖరి విడిచిపెట్టి 45 లక్షల మంది వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మరియు కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ముఖ్యమంత్రి మొండి వైఖరితో ఉంటే రాబోయే రోజులలో 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు ... అనంతరం ఆత్మకూర్ మండల తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి కి కలిసి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ ,వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కన్వీనర్అర్షం చిరంజీవి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై కుట్రపూరితమైన రాజకీయాలు



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ వద్ద సోమవారం కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు చెవులమద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ....గంగాధర మండలం కేంద్రానికి చెందిన బండారి శ్రీనివాస్ ఈనెల 12న సోషల్ మీడియాలో అసభ్యకర పదజాలాలు వాడుతూ పోస్ట్ చేసినందుకు చేసిన సందర్భంలో....బండారి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ లోనే పనిచేస్తున్నావు ఇలాంటి అసభ్యకర పోస్టులు ఎందుకు షేర్ చేస్తున్నావని ఫోన్లో మాట్లాడడం జరిగింది.. కానీ ఆయన ఇష్టమొచ్చిన రీతిలో అసభ్య పదజాలంతో పార్టీ వ్యక్తిగత దూషణకు దిగుతూ దుర్భాషలాడడం చేయడం జరిగింది ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం జరిగింది.. మరుసటి రోజు చెవులమద్ది శ్రీనివాస్ (ఆర్మీ) మల్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఎస్సై అతనిని పిలిపించి, నన్ను కూడా పిలిపిచ్చి కౌన్సెలింగ్ చేయడం జరిగింది.. ఈ నేపథ్యంలో అతను నాకు క్షమాపణ చెప్పడంతో ఈ సమస్య అప్పటికే ముగిసింది. అనుకునే లోపే....మరుసటి రోజు కల్పన బార్ లో మద్యం సేవిస్తూ, దాంతో పాటు ఎలుకల మందు తాగినట్లు నటించి ఎస్ఐ ని ఎమ్మెల్యే ని బదనం చేసే ప్రయత్నం గా సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇతనీ వెనుక మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ప్రోత్సాహంతో జరుగుతుందని ఆరోపించారు..గత అసెంబ్లీ ఎలక్షన్లు ప్రచారంలో %దీ=వా% ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రశ్నించినందుకు గాను దృష్టిలో పెట్టుకొని నాపై కోపంతో ఎమ్మెల్యే రవిశంకర్ కుట్ర పూరిత వ్యవహారాలు చేస్తున్నారని శ్రీనివాస్ ఆరోపించారు.. రవి శంకర్ నువ్వు మాదిగ బిడ్డ వే కదా !నిన్ను అలా ఎవరైనా తిడితే నువ్వు సహిస్తావా ?అని అన్నారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేసే అభివృద్ధి పనులను ఓర్చుకోలేక కుట్రపూరితమైన వ్యవహారాలు చేసుడు సరికాదన్నారు.ఈ కార్యక్రమంలోపార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ , , దళిత నాయకులు మ్యాక లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి ,తాళ్ల హరినాథ్,మల్యాల రమేష్ ,నులుగొండ సురేష్, గడి కొప్పుల రమేష్, ముత్యాల నరసింహారెడ్డి, జంగిల్ హనుమంతు , మరాటి గంగారెడ్డి , దూడం రామాంజనేయులు, ముద%శీ% మల్లేశం,బండి రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ





మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బండ నాగారం రైతు పరస్పర సహకార సంఘం అధ్యక్షులు చల్లా సత్యలక్ష్మి సురేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో విద్యార్థులకు అందించారు, అనంతరం వారు మాట్లాడుతూ, రైతు పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కొల్ల వెంకటరెడ్డి, చల్ల జనార్దన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు హెచ్ఎం హేమారాణి, ఇజ్జగిరి సిద్దయ్య, సంపత్ కుమార్, శ్వేత, వాసంతి, అంగన్వాడీ టీచర్ రజిత, అటెండర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ లు పెంచకుంటే సీఎం పదవికి రాజీనామా చెయాలి

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 15 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)పద్మశ్రీ మంద కృష్ణ మాదిగా ఆదేశాల మేరకుసోమవారం జగిత్యాల జిల్లా మల్యాల మండలంతహసీల్దార్ కార్యాలయం లో వినతిపత్రం.మండల్ కన్వీనర్ ముప్పారపు రామస్వామి, అధ్యక్షుతన వికలాంగుల, బీడీ కార్మికుల పెన్షన్ పెంపు కొరకు, ఏర్పాటు చేయగాఈ సమావేశ ముఖ్య అతిథులుగా పాల్గొన్నజిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ హాజరై మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు వృద్ధులకు వితంతువులకు 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6000 వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా దాటి వేసే ప్రయత్నం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవంటే అందాల పోటీలకు డబ్బులు ఎలా ఉన్నాయ్, వందల ఎకరాల భూములు ఉన్న వాళ్లకు రుణమాపి చేయడం కోసం డబ్బులు ఉంటాయి కని ఆసరా పెన్షన్దారులకు పెన్షన్ పెంచడం కోసం డబ్బులు లెవాఅని ఆవేదన వ్యక్తం చేశారు, ఇకనైనా పెన్షన్ లు పెంచకుంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో మీకు ఓటమి తప్పదని కోరారు. ఈ కార్యక్రమంలో నక్క రాజయ్య, తడగొండ రాజు, కో కన్వీనర్ గుడిసె రవి, బెజ్జంకి రవి, ముప్పారపు అశోక్, నేరెళ్ల బుజ్జక్క, మునుగురు అజయ్,మరియు వృద్ధులు వితంతుల వికలాంగులు బీడీల కార్మికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రాయపోల్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి నుంచి రాయపోలు వరకు రోడ్డు గుంతల మయంగా మారిందని, వెంటనే మరమ్మత్తులు చేసి, రోడ్డును విస్తరించాలని సోమవారం ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాదర్బార్ లో ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి జగన్ మాట్లాడుతూ పోల్కంపల్లి నుంచి రాయపోల్ వరకు ఉన్న రోడ్డు గుంతల మయంగా ఉన్నాయని, ప్రమాదాలకు నిలయంగా మారిందని అన్నారు. ఈ రోడ్డుపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని, రోడ్డు కొన్నిచోట్ల ఇరుకుగా ఉండటంవల్ల భారీ వాహనాలు వెళ్లలేకపోతున్నాయన్నారు. పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. గతంలో ఎమ్మెల్యే, అధికారులు హామీ ఇచ్చినప్పటికీ నేటికీ పనులు మాత్రం ప్రారంభం కావడం లేదని అన్నారు. తక్షణమే ఈ రోడ్డు పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పి జగన్, మండల కమిటీ సభ్యులు ఆమనగంటి వెంకటేష్, చెరుకూరి నర్సింహా,మాడ్గుల కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంనిడమనూరు మండలం,నర్సింహుల గూడెం వాస్తవ్యులు అయినటువంటి పల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నతదనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,పల్ రెడ్డి లక్ష్మారెడ్డి,శశాంక్ రెడ్డి,కోడుమూరు వెంకటరెడ్డి,బుసిరెడ్డి మట్టా రెడ్డి, గజ్జల శివారెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,ఇస్రం లింగస్వామి,షేక్ అబ్దుల్ కరీం,పసుపులేటి నితిన్ మరియు నర్సింహూల గూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### పసుపులేటి కృష్ణ కుమారుడిని పరామర్శించిన.

# నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కలనాగార్జునసాగర్ నియోజకవర్గంతిరుమలగిరి(సాగర్)మండలతిరుమలగిరి సాగర్





వాస్తవ్యులు.జిల్లా ఫోటో,విడియో గ్రాపర్ల అసోసియేషన్ అధ్యక్షులు.పసుపులేటి కృష్ణ పెద్ద కుమారుడికి ఇటీవల హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదంలో గాయపడి,తలకు తీవ్ర గాయమై..హైదరాబాద్ లో శస్త్రచికిత్స చేయడం జరిగింది.తిరుమలగిరి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నా వారిని పరామర్శించిన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు.తాజా మాజీ జడ్పీటీసీ శ్రీమతి అంగోతు సూర్య భాస్య నాయక్, మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్,మాజీ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు బీవీ రమణ రాజు,యువ నాయకులు మెరావత్ ముని నాయక్ (ఆస్ట్రేలియా), హాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,మాజీ యం.పి.టి.సి గుండెబోయిన అంజి యాదవ్,పాతనబోయిన సురేష్,తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఇంజనీర్స్ డే వేడుకలు.

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164 వ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న జాతీయ ఇంజనీర్స్ డే ను పురస్కరించుకొని మధిర మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేష్ రెడ్డిని, మరియు అసిస్టెంట్ ఇంజనీర్ గుర్రం శ్రావ్యాను శాలువాలతో సన్మానించి సత్కరించడమైనది.ఈ సందర్భంగా పౌర సమాచార సేవా కేంద్రం నిర్వాహకులు,అధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల యొక్క పాత్ర గొప్పదని, వారి సేవలు మరువలేనివని వివరించడం జరిగింది.ఇకముందు కూడా దేశాభివృద్ధిలో వారి సేవలు అగ్రగామిగా ఉండాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చారు గుండ్ల లక్ష్మీనరసింహామూర్తి,భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, ఆర్యవైశ్య ప్రముఖులు దాచేపల్లి రాము,పురపాలక సంఘం కార్యాలయ మేనేజర్ ఉదయ్ కుమార్,రేవతి,వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి,ఆర్ఐ,బిల్ కలెక్టర్లు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## దశదినకర్మకు హాజరైన తుంబూరు దయాకర్ రెడ్డి,డా. కోట రాంబాబు





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం రావినూతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ రాములు నాయక్ తండ్రి ఇటీవలె అకాల మరణం పొందగా వారి దశదినకర్మకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా కోట రాంబాబు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు. వారి మృతికి గల వివరాల అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో టిఏసి సభ్యులు ముమ్మినేని కృష్ణ,భూక్య సైదా నాయక్,భాగం నాగేశ్వరరావు, గొడుగు కృష్ణ,బంధం తిరుపతిరావు,గణపవరపు వెంకటేశ్వర్లు,అహరోన్ తదితరులు పాల్గొన్నారు.




# స్కూల్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు కొన్నె ఉపేందర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో రామచంద్రపురం గ్రామంలో మరియు బచ్చన్నపేట మండల కేంద్రం లో 21,23-08-25 న నిర్వహించబడిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మరియు పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమానికి వాణి హై స్కూల్శ్రీ రామకృష్ణ హైస్కూల్, తుమ్మబలా హైస్కూల్, రామచంద్రపురం స్కూల్, విద్యార్థులు 300 మంది పాల్గొన్నారు శ్రీ కృష్ణ వేశధారన, రాధా వేశధారణ, భారత నాట్యం, భక్తి పాటలకు డ్యాన్స్ లు చేయడం జరిగింది వారందరికీ ఈ రోజు, వారి స్కూల్ లకు వెళ్లి ప్రశంసా పత్రాలను మరియు ఎగ్జామ్ ఫ్యాడ్స్, ప్రత్యేక జ్ఞాపికలను అందిస్తూ ఉపాధ్యాయులకు పిల్లలకు శాలువాలతో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులకు పిల్లలలకు గ్రామస్తులకు జనగామ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారుఈ కార్యక్రమంలో జనగామ కమిటీ అధ్యక్షులు శ్రీనాథ్ శ్రేష్ఠి, భువనగిరి, కమిటీల అధ్యక్షులు దేవేందర్, లింగస్వామి, సూరజ్, మదర్, మణెమ్మ,అమృత శ్రీ పండు లావణ్య, మల్లేష్, సిద్దేశ్వర్, భూపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి,జోగిరెడ్డి, ఉపాధ్యాయులు,స్కూల్ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.




# పదవ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్ళ పంపిణీ

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర బండి సంజయ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని చేపట్టిన మోడీ కానుక సైకిల్ పంపిణీ కార్యక్రమం సోమవారం రాంపూర్ గ్రామంలో విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,. బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం, గుగ్గిళ్ళ గంగరాజు, బూరుగుపల్లి అనిల్, హరీష్, రఘు, రాజశేఖర్, నక్క ఆనందం, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఘన సన్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుమల మండలం పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న లైవ్ స్టాక్ అసిస్టెంట్ నుండి జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ గా ప్రమోషన్ పొందిన ఎం. ఏ. హమీద్ ను మరియు వెటర్నరీ అసిస్టెంట్ నుండి లైవ్ స్టాక్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పొందిన పి. లోకేష్ రెడ్డి ని హాలియా మండల పశువైద్యాధికారి సి.హెచ్ మహిపాల్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎండి చాంద్ , గోపాలమిత్రలు జానపాటి కోటేష్ పసునూరు అనిల్ కుమార్ చిట్యాల రాంబాబు, వెటర్నరీ మెడికల్ షాప్ యజమానులు తెలకపల్లి శీను కత్తి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



### సంక్షేమ పథకాలు ఆన్లైన్ సేవలను సిఎస్సి కి

# కేటాయించాలని

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.జనగామ జిల్లా బచ్చన్నపేట రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ఆన్లైన్ సేవలను మా యొక్క (కామన్ సర్వీస్ సెంటర్ )సిఎస్సి కి కేటాయించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపెల్లి వెంకటేశ్వర్లు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూగ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి మా యొక్క సిఎస్సి సెంటర్లో గత తొమ్మిది పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి సంక్షేమ పథకాలు మరియు కొన్ని రాష్ట్ర సర్వేలకు సంబంధించిన సేవలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి సంబంధించినటువంటి నూతన సంక్షేమ పథకాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ మా యొక్క సెంటర్లలో ఆన్లైన్ సర్వీసులు అందిస్తా ఉన్నాం. అలాగే మా సెంటర్ ద్వారా మాకు స్వయం ఉపాధి చేసుకుంటూ ఉన్నాం తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి సంక్షేమ పథకాలు ఆన్లైన్లో మా సిఎస్సి సెంటర్లకు కేటాయించినట్లయితే రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ స్థాయిలో ఉన్న 13000 సి ఎస్ సి,లు ఉన్నాయి. కాబట్టి అధిక మొత్తంలో ప్రజలు గ్రామీణ స్థాయి వరకు చేరుకునే అవకాశం ఉంటుంది ఆన్లైన్లో చేసుకునే సమయంలో వారికి సమయం వృధా కాకుండా ఒక గ్రామం నుంచి మండలానికి వెళ్లకుండా ఆర్థిక భారం కూడా తగ్గుతుంది ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం ఆశయం కూడా నెరవేరుతుందని అట్టి సంక్షేమ పథకాలను వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి అట్టి ఆన్లైన్ సర్వీసులను మా యొక్క సిఎస్సి సెంటర్ కు కేటాయించాలనివినతిపత్రాన్ని సంబంధిత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిలయన్స్ డే రోజు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో టిసివిడిఎస్ఎస్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలుకొన్నె రామకృష్ణ, వగలబోయిన కృష్ణ, అనుప మహేందర్, తీగల అశోక్, భాష పాక విష్ణు, తదితరులు పాల్గొన్నారు

# వికలాంగులకు పెన్షన్ పెంచాలి






మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్స్థానిక మధిర ఎమ్మార్వో కార్యాలయం నందు ఎమ్మార్పీఎస్ వీహెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని దిబ్బంధం చేయడం జరిగినది.రేవంత్ రెడ్డి పింఛన్లు పెంచుకుంటే తాడోపేడో తెలుసుకుంటామని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అధికారం వచ్చిన వెంటనే వృద్ధులు వితంతువులు వికలాంగులు పించను 2000 నుండి 4000 మరియు 4000 నుండి 6000 వరకు పింఛను పెంచుతామని హామీ ఇచ్చారు కానీ2 సంవత్సరాలు అవుతున్న గాని పింఛన్లు పెంచకపోవడం బాధాకరంగా ఉందని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో పాశపు ఏనుక మాదిగ కనకపుడి శ్రీనివాస్ మాదిగ రాయబారపు దాసు మాదిగ కూరపాటి సురేష్ మాదిగ మేకల రాజా మాదిగ వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ దోర్నాల ఆంజనేయులు మాదిగ మెసుపోగు ఇర్మియ మాదిగ పల్లె పొగుడు పల్లె పోగు స్వామి తేల్లూరి రాజరత్నం మాదిగ గుమ్మడి రామారావు ఎస్.కె రంజాన్ విహెచ్పిఎస్ నాయకులు ఎండి యూసుఫ్ దోర్నాల సుజాత ఏసుబాబు తదితరులు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామ శెట్టి నాగేశ్వరావు జిల్లా కార్యదర్శి చిలివేరులు సాంబశివరావు జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు జిల్లా కౌన్సిల్ నెంబర్ బాపట్ల రమేష్ టౌన్ అధ్యక్షులు శివరాజు సుమంత్ మరస కట్ల స్వర్ణాకర్ బిజెపి నాయకులు జిల్లా నాయకులు పగిడిపల్లి కాశీ రావు సంఘీభావం తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో సేవాపక్షం కార్యశాల.



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 17 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)సోమవారం నిర్వహించిన సమావేశంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75 జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 25న డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి అక్టోబర్ 2 గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వరకు పదిహేను రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి బిజెపి మండల అధ్యక్షుడు చెవులమద్ది శేఖర్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాజీ మండల అధ్యక్షులు కట్ట మహేష్ మాట్లాడుతూ పదకొండున్నర ఏళ్ల నరేంద్ర మోదీ పాలన ఒక స్వర్ణ యుగమని ప్రధానమంత్రితో సహా ఏఒక్క మంత్రిపై అవినీతి ఆరోపణలు లేవని పొరుగు దేశాలు సైతం నరేంద్ర మోదీ లాంటి ఆదర్శ పాలన కావాలని కొనియాడుతున్నారని అన్నారు.ఇలాంటి గొప్ప నాయకుని జన్మదిన వేడుకలు 15 రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అందులో భాగంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని వివిధ అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు,చెట్లు నాటడం స్వచ్ఛ భారత్ లో భాగంగా మండలంలోని పాఠశాలలు ఆలయాల్లో పరిసరాలను పరిశుభ్రం చేయాలని సూచించారు. సెప్టెంబర్ 17రోజున తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలతో పాటు విశ్వకర్మ జయంతిని కూడా ఘనంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను మండలంలోని ప్రతి ఇంటింటికీ తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయకేతనం ఎగురవేసేలా ప్రతిఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేయాలని అన్నారు.అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు.ఈసమావేశంలో సీనియర్ నాయకులు సింహాచలం సత్యనారాయణ ఉపాధ్యక్షులు కట్ట క్రాంతి ప్రధాన కార్యదర్శులు ప్రశాంత్. స్వామి టౌన్ అధ్యక్షులు సంగం కళ్యాణ్ దళిత మోర్చా అధ్యక్షులు జగదీష్ సిద్దుల రాజేశం తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కే హెచ్ ఆర్

సెప్టెంబర్15మన సాక్షి గొంతుకఆత్మకూరు(యం)మండలం మోదుగుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క శ్రీకాంత్ రెడ్డి అనారోగ్య కారణంగా మరణించారు,వారి కుటుంబానికి కే హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహాయంతో 10,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి తల్లి బొక్క అంజమ్మ కు అందజేశారు,ఈ కార్యక్రమంలో మోదుగుంట గ్రామ శాఖ అధ్యక్షులు సోలిపురం తిరుమల్ రెడ్డి,మండల సెక్రెటరీ జనరల్ మామిడి శ్రీనివాస్ రెడ్డి,మండల నాయకులు సోలిపురం ఎల్లారెడ్డి,మామిడి అంజిరెడ్డి,సోలిపురం దేవేందర్ రెడ్డి,కావటి మహేష్,మామిడి చెన్నారెడ్డి,నిమ్మల సతీష్,మల్లెపూల మల్లయ్య, ఏనుగు అంజిరెడ్డి, బెజ్జరబోయిన సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు,

## రైతుబంధు రైతు రుణమాఫీ చేసిన విధంగా.. పింఛన్లు పెంచాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ.



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో... ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...22 నెలలుగా పెన్షన్ల పెంపు కోసం ఎదురు చూస్తున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రికి పరిపాలించే నైతిక అర్హత లేదని, పెన్షన్ పెంచి కొత్త పెన్షన్లు మంజూరు చేసేంత వరకు రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ ఉద్యమం కొనసాగుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ అన్నారు.మహేశ్వరం మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు పెన్షన్లు పెంచాలి అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కార్యాలయాన్ని పెన్షన్ దారులతో ముట్టడించడం జరిగింది.ఈ ముట్టడి ఆందోళన మహాధర్నాకు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ .. “2023 ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వికలాంగులకు రూ 6000/- వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ రూ 4000/- పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి, నమ్మి ఓట్లేసిన పెన్షన్ దారులను ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న పెన్షన్లు ఏడు సంవత్సరాలుగా కొత్త పెన్షన్లు మంజూరు కాక, పెన్షన్ మీదనే ఆధారపడి జీవించే నిస్సహాయులైన పేదవర్గాల గోస నీకు కనబడడం లేదా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ, మండల సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ మాదిగ, జంగయ్య మాదిగ,, బక్కని అశోక్ మాదిగ, రాజు మాదిగ, చంద్రయ్య, పెన్షన్ దారులు బక్కని లావణ్య, బచ్చు మల్లమ్మ, కొండని ఎల్లమ్మ, పెండ్యాల గణేష్, రావుగల్ల చంద్రయ్య, దప్పు వెంకటమ్మ, ఎర్ర యాదమ్మ, బుచ్చమ్మ వృద్ధులు వితంతువులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.



### బిఆర్ఎస్ పార్టీ నుండి 200 కుటుంబాలు

## కాంగ్రెస్ పార్టీలోకి చేరిక


మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర నియోజకవర్గం చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు అద్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుండి 200 కుటుంబాలు నందిని విక్రమార్క చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.వారితో పాటు వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న తోటి మిత్రులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

-1లక్ష 75 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన సురిగి యాదయ్య తండ్రి నరసింహ. మేడిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో1999-2000 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థి. తాను హస్తినాపురంలో నివాసం ఉంటాడు. అతని భార్య స్వాతి, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. యాదయ్య, ఫంక్షన్స్ కి, డెకరేషన్, సెట్టింగ్స్, స్టేజెస్ వేస్తుంటాడు. సురిగి యాదయ్య గత నెల ఆగస్టు 17న గడ్డ మల్లయ్య గూడ గ్రామానికి చెందిన తన మిత్రుడు బోనాల పండుగకి వెళ్లి, తిరుగు ప్రయాణంలో సాయంత్రం స్కూటీ పైన హైదరాబాద్ వెళు తున్న క్రమంలో గున్ గల్,ఆగపల్లి మధ్యలో కారు తగిలి కింద పడిపోవడంతో తలకు బలమైన గాయాలు తగిలాయి. హైదరాబాద్ కామినేని హాస్పిటల్ లో తలకు సర్జరీ చేసి దాదాపు 15 రోజులు అవుతుంది. హాస్పిటల్లో ఐసీయూలోనే ఉంచి వైద్యాన్ని అందిస్తున్నారు. ప్రస్తుతం చైతన్యపురి లోని క్రిస్టల్ న్యూరో రెహిబిటేషన్ సెంటర్ ప్రైవేటు హాస్పిటల్లో బ్రెయిన్ కు సంబంధించిన చికిత్సను అందిస్తున్నారు. ఈ విషయము తెలుసుకున్న తనతో పాటు చదువుకున్న మేడిపల్లి హై స్కూల్ 1999 - 2000 ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులు, మేడిపల్లి, మల్కిజ్ గూడ, నానక్ నగర్, తక్కల్లపల్లి, కొత్తపల్లి గ్రామాలకు చెందిన స్నేహితుల కలిసి, పరామర్శించి, వారి కుటుంబానికి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ స్నేహమంటే కలిసి ఉన్నప్పుడే కాదు, ఆపదలో ఉన్నప్పుడు కూడా స్నేహబంధం కనిపించాలని అన్నారు. ఆపదలో ఉన్న తమ మిత్రులు ఎవరికైనా ఆపద వస్తే మేము ఉన్నామంటూ, తమ వంతు చేయూతనందిస్తామని, స్నేహ బావ సంకల్పంతో తమ తమ స్తోమత తగ్గట్టుగా డబ్బులు జమ చేసి 1లక్ష,75, వేల రూపాయలు అందజేసి, యాదయ్య భగవంతుని ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని, తమ అందరితో, కుటుంబ సభ్యులతో, సంతోషంగా తిరగాలని తోటి మిత్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు వరికుప్పల సుధాకర్, కలకొండ అంజయ్య,వేణుగోపాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి,బోజయ్య, కొండల్ రెడ్డి,రాజు,ప్రభాకర్, కిరణ్ కుమార్ ,యాదగిరి గౌడ్, ముత్యాలు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ తో పేదలకు వరం కేఎల్ఆర్

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేలాది కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు రాష్ట్ర కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయంలో 50 మంది రోగులకు, వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పేద రోగుల శస్త్ర చికిత్సలు, వైద్యానికి అత్యధికంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల కార్పొరేట్ వైద్యం అందిస్తూనే... అందని వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా కుటుంబాలకు సాంత్వన చేకూర్చుతున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యం తోపాటు గూడు లేని ప్రతీ పేదోడికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్నామని కేఎల్ఆర్ గుర్తు చేశారు.త్వరలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇందిరమ్మ కమిటీలు, గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు ఇంటి వద్దకే వచ్చి రోగులకు అందజేస్తారని లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, మహిళా ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, యువజన కాంగ్రెస్ నేతలు, రోగుల కుటుంబాలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నేరడలో సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక,విద్యుత్,ప్రణాళిక శాఖమాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన కోట లక్ష్మి కి 20,000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కును ఆమెకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు,కాంగ్రెస్ గ్రామ నాయకులు చెవుల తిరుపతిరావు,వంకాయలపాటి మాధవరావు,సిపిఐ గ్రామ నాయకులు షేక్ దస్తగిరి,మట్టా రవి, గుండెపోగు ప్రభాకర్,కోట రాములు,కోట హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## పెన్షన్లు పెంచేవరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం ఆగదు:




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు రూ. 6 వేలు, చేయుత పెన్షన్ దారులకు 4 వేలు వెంటనే పెన్షన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ శంకర్పల్లి మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా ఇన్చార్జి మాసాయిపేట యాదగిరి, ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, బీడీ, గీత కార్మికులకు మరియు కండరాల క్షీణత 15 వేలు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4 వేల నుండి 6 వేలు చేయూత, పెన్షన్ దారులకు 2 వేలు నుండి 4 వేలు ఇస్తానని ఎన్నికలో హామీ ఇచ్చి ఇప్పటికి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 21 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని విమర్శించారు. పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగ సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్ పిఎస్) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు పెన్షన్ దారులతో మహాధర్న నిర్వహించారు. తహసీల్దార్ సురేందర్ కు వినతిపత్రం ఇచ్చారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెన్షన్ పెంచాలని అనేక రకాలుగా పోరాటం చేస్తూనే ఉన్నాము. పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని తహసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల, మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాత విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం.



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండల పరిధిలోని నాగులవంచ ఎన్.ఎస్.పి క్వార్టర్స్ ఏరియాలో కనకదుర్గమ్మ విగ్రహం ఏర్పాటు కొరకు భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేసినారు.కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీ నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో స్థలదాతఎనిశెట్టి వెంకట కృష్ణారావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,మండలటిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, మండల కాంగ్రెస్ నాయకులుఆలస్యం బసవయ్య,మండల సిపిఎం నాయకులు మునుకుంట్ల సుబ్బారావు,మండల బిజెపి నాయకులు మద్దినేని వెంకటేశ్వరరావు,టిఆర్ఎస్ నాయకులుఅంబటి వెంకటి,వంకాయలపాటి శివ ,సిపిఎం నాయకులు రౌతు అప్పారావు,గ్రామ పెద్దలు కొమ్మినేని వెంకటేశ్వరరావు, కందిమల్ల పుల్లయ్య,కేమా వెంకటేశ్వర్లు, అయినాల నాగేశ్వరరావు,ఉల్లి కృష్ణమాచార్యులు,పురోహితుడు రాళ్ల బండి వెంకటరమణ శాస్త్రి తదితరులు హాజరయ్యారు.

మన సాక్షి గొంతుక
మంగళవారం16 సెప్టెంబర్2025



# ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో... రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రవీణ్ మాట్లాడుతూ...భారత విద్యార్థి ఫెడరేషన్( ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహేశ్వరం మోడల్ స్కూల్ లో జరుగుతున్న అన్యాయంపై ప్రజా దర్బార్ జిల్లా రెవెన్యూ అధికారి సంగీత కి మరియు అడిషనల్ డీఈవో పూర్ణచంద్ర కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది పాఠశాల ప్రిన్సిపల్ ఇష్టానుసారంగా పాఠశాలకి వస్తున్నారు కనీసం సమయం పాటించకుండా వెళ్ళిపోతున్నారు. పాఠశాలకు పెద్దదిక్కుగా ఉన్న ప్రిన్సిపల్ సమయం పాటించకుండా ఉంటే తోటి ఉపాధ్యాయులు ఏ విధంగా ఉంటారని ప్రశ్నించారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్య లో నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద స్కావెంజర్ల జీతాల కోసం వచ్చే నిధుల్లో అవకతవకలు జరిగి నట్లు కనిపిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎరుపుల తరంగ్, జిల్లా కమిటీ సభ్యులు సిద్దు, తరుణ్,రాహుల్, కిరణ్, భారత్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వేస్టేషన్ల అభివృద్ధి

## మంచిర్యాలలో 26 కోట్ల రూపాయలతో అమృత్ భారత్ పనులు

## కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్





మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లాకంద్ర ప్రభుత్వం ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేపట్టిందని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో వందే భారత్ 20101 నాగ్ పూర్ – సికింద్రాబాద్ రైలు స్టాపేజీని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి, డి.ఆర్.ఎం. గోపాలకృష్ణన్, రఘు, దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీధర్ లతో కలిసి ప్రారంభించారుఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ రైల్వే స్టేషన్లను ఎయిర్ పోర్టులను తలపించేలా తీర్చిదిద్దడం జరుగుతుందని, మంచిర్యాలలో 26 కోట్ల రూపాయలతో అమృత్ భారత్ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 2019లో దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా 150 వందే భారత్ ట్రైన్లను ప్రారంభించడం జరిగిందని, ఒక్కొక్క ట్రైన్ విలువ 130 కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్రంలో 5 వందే భారత్ ట్రైన్లను నడిపించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ నుండి పూణే, హైదరాబాద్ నుండి నాందేడ్ కు వందే భారత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2014 ప్రణాళికలో తెలంగాణ రాష్ట్రానికి 258 కోట్లు కేటాయించడం జరిగిందని, 2025 సంవత్సరంలో 5 వేల 337 కోట్ల రూపాయల రైల్వే బడ్జెట్ కేటాయించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంతం నుండి ఉదయం వేళలో హైదరాబాద్ కు ట్రైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమయంలో వందే భారత్ స్టాపేజీ ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. మంచిర్యాల నుండి భక్తులు శబరిమలై వెళ్లేందుకు కేరళ ఎక్స్ప్రెస్ రైలును మంచిర్యాలలో హాల్టింగ్ చేయాలని కోరారు. 10 వేల కోట్ల రూపాయలతో రామగుండం యూరియా ప్లాంట్ రీఓపెనింగ్ చేయించడం జరిగిందని, మరొక ప్లాంట్ ఏర్పాటు చేసినట్లయితే యూరియా కొరత ఉండదని తెలిపారుఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సదస్సు ....ఏడిఈ అనురాధ.



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ఈనెల 17వ తేదీన విద్యుత్ వినియోగదారుల సదస్సు ఎర్రుపాలెం సబ్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం.అనురాధ ఒక ప్రకటనలో తెలియజేశారు.విద్యుత్ పునరుద్ధరణ,కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ల మార్చటం,వోల్టేజ్ హెచ్చుతగ్గులు,డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల,లోపాలు ఉన్న మీటర్లు మార్చడం,నూతన సర్వీసుల మంజూరు, అదనపులోడు క్రమబద్ధీకరించుకొనుట,సర్వీస్ పేరు మార్పు,కేటగిరి మార్పు, సర్వీసు కనెక్షన్ రద్దు,విద్యుత్ వాడకానికన్నా హెచ్చు మొత్తంలో వచ్చిన బిల్లులను సరిచేయుట తదితర విద్యుత్ సంబంధిత సమస్యలను వినియోగదారులు వ్రాత పూర్వకంగా అందించవచ్చునని తెలియజేశారు. ఈ ఫిర్యాదులు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వీకరించబడును.ఈ కార్యక్రమానికి టీజీ ఎన్పీడీసీఎల్ సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ ఎన్. వి. వేణుగోపాలచారి (87124 81311),మెంబర్ టెక్నికల్ కె. రమేష్ (87124 81314),మెంబర్ ఫైనాన్స్ ఎం. దేవేందర్ (87124 81316),ఇండిపెండెంట్ మెంబర్ ఎం. రామారావు (87124 814 85) లు పాల్గొనేదరని తెలియజేశారు.

# నేడు శంకర్‌పల్లి పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేత



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)నేడు మంగళవారం శంకర్‌పల్లి మున్సిపల్, మండల పరిధిలో33/11%ఖఎ% పనుల కారణంగా ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారి ప్రదీప్ కుమార్ తెలిపారు. శంకర్‌పల్లి పట్టణం, సింగాపూర్, డబల్ బెడ్ రూమ్, కొండకల్, ఫతేపూర్, శేరిగూడ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని, ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.





# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘీభావంగా ధర్నా.

మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని %×దీ% అంబేద్కర్ చౌరస్తా ఆవరణలో కలకత్తా లోని కోల్ ఇండియా కార్యాలయం ముందు బొగ్గు పెన్షన్ దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అల్ ఇండియా కోల్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న ధర్నా పోరాటానికి సంఘీభావంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ గత 27 సంవత్సరాల నుండి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను కరువు భత్యం తో కూడిన 50 శాతం పెన్షన్ వెంటనే పెంచాలని , అధికారులకు మాదిరి గానే %జూ=మీా% వైద్య సౌకర్యాలకోసం విశ్రాంత ఉద్యోగులకు కూడా 25 లక్షల వరకు పెంచాలని 2017 నుండే విశ్రాంత ఉద్యోగులకు కూడా 20 లక్షల గ్రాడ్యుటీ చెల్లించాలని , కనీస పెన్షన్ 15 వేలుగా నిర్ణయించాలని , సింగరేణి ల మారుపేర్లను సరి చేయాలని, సింగరేణి లో కొత్తగ అండర్ గ్రౌండ్ బొగ్గు బావులను ప్రారంభించాలని ,అర్హులైన విశ్రాంత ఉద్యోగులకు వైట్ రేషన్ కార్డు, ఆసరా పెన్షన్, 250 గజాల స్థలం ఇవ్వాలని, ఏరియా హాస్పిటల్ లల్లో ఉచితంగా వైద్యం అందించి బీపీ, షుగర్, గోళీలు అందుబాటులో ఉంచాలని తదితర డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని కోల్ ఇండియా, సింగరేణి , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ లను

సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లల్లి అని పెద్ద పెట్టున నినాదాలు చేసినారు.

ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాలబండి రాజన్న , అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య , సలహాదారుడు పి పోచయ్య , నాయకులు ఎల్లబోని గంగయ్య , రమేష్ , రాజిరెడ్డి , గోపతి లక్ష్మణ్ , మేకల రామయ్య , పరిష శ్రీనివాస్ , ఎం సత్యనారాయణ రావు , గూడ శ్రీనన్న , దేవులపల్లి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట వికలాంగుల ధర్నా




( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బాలాపూర్ మండల్ కార్యాలయం ముందు పెన్షన్ పెంచాలని వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు మహా ధర్నాను విజయవంతం చేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి మండల ఇన్చార్జి బోర్ర రవి మాదిగ ఆధ్వర్యంలో బాలాపూర్ మండల్ కన్వీనర్ వంక ప్రభాకర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డీకే నరసింహ మస్కూరు సుధాకర్ అన్న జనార్ధన్పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధమే – అధికార పార్టీ పెంచదు ప్రతిపక్షం అడగదు అదేవిధంగా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని సంవత్సరాలకు కొద్ది పెండింగ్లో ఉన్న పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాలాపూర్ తాసిల్దార్ కి డిటి కి వేరువేరున వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు ని చూసి నేర్చుకోవాలని గుర్తు చేశారు. ఇప్పటికైనా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల బాలాపూర్ దివ్యాంగుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల కామాచి మహేష్ ఉపాధ్యక్షులు అల్లం రామకృష్ణ లీగల్ అడ్వైజర్ ప్రేమ్ కుమార్ విజయకుమార్ లింగస్వామి చాగంటి పుల్లయ్య కొండమీద శ్రీనివాస్ రవి చంద్రశేఖర్ నవీన్ నరసింహ అంజి కుమార్ కల్పనా శీను దుర్గ జంగమ్మ మూర్తి ప్రవీణ్ సురేష్ కల్పన చంద్రకళ విజయ్ కుమార్ సురేందర్ శేఖర్ సంతోష్ శేఖర్ భాస్కరాచారి విజయ్ కుమార్ ప్రభాకర్ శేఖర్ సత్యనారాయణ గజేందర్ బాలమణి సురేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# గుంతల మయమైన రోడ్డు .... పట్టించుకోని అధికారులు



మన సాక్షి గొంతుక న్యూస్/రఘునాథపల్లి రూరల్:మండల కేంద్రంలోని ఖిలాషాపూర్ నుండి నిడిగొండ వరకు ఉన్న రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల మయంగా మారిందని దాన్ని అధికారులు పట్టించుకోవడం లేదని,ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆ రోడ్డుకు ఆరు కోట్ల నిధులు కేటాయించినా,శంకుస్థాపనకే పరిమితమైందని,రోడ్డు పనులు ఇంతవరకు ప్రారంభం కాలేదని అన్నారు.ప్రతిరోజు మాదారం నుండి 20 మందికి పైగా విద్యార్థులు ఖిలాషాపూర్ పాఠశాలకు ఇదే దారిలో వెళ్తుంటారు.స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి,అధికారులు చొరవ తీసుకుని ఇప్పటికైనా రోడ్డు పనులు ప్రారంభించేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు,బీజేపీ నాయకులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో మాదారం బీజేపీ పార్టీ బూత్ అధ్యక్షులు బాల్నే బిక్షపతి,కోట సమ్మయ్య,వల్లల శ్రీశైలం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చండి

## అంగన్వాడి టీచర్ల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతాను



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు తమ సమస్యల పరిష్కారం కోసం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి మెమొరాండం సమర్పించారు.అంగన్వాడీలను నిర్వీర్యం చేసే విధంగా ప్రీ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేయడం తగదని, వాటిని అంగన్వాడీ టీచర్లకే అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రేవంత్ రెడ్డి సర్కార్ 18 వేతనం అమలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ "అంగన్వాడీ టీచర్ల సమస్యలు న్యాయమైనవే. తరపున రాబోయే అసెంబ్లీలో గళం విప్పుతాను. ముఖ్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు మీ పక్షాన పోరాటం కొనసాగిస్తాను" అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గంలోని అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ప్రకటించాలని,



మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేశ్ బాబు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, రేషన్ డీలర్ల ఆశాజ్యోతి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కలసి, రాష్ట్ర రేషన్ డీలర్ల ప్రధాన సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు.ముందుగా తీసుకున్న అపాయింట్‌మెంట్ ప్రకారం నిన్న రాత్రి సీఎం ఆఫీస్ పీఏ,ఫోన్ చేసి, సోమవారం ఉదయం 8 గంటలకు తనతో పాటు మరొకరిని తీసుకుని సీఎం, నివాసానికి రావాలని బత్తుల రమేశ్ బాబుకు తెలియజేయగా, ఉదయం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేశ్ బాబు, ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల హన్మాండ్లు హైదరాబాద్‌లోని సీఎం,నివాసానికి వెళ్లి హాజరయ్యారు.ఉదయం 7.30 గంటలకు జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయాన్ని దర్శించి, రేషన్ డీలర్లకు గౌరవ వేతనం తొందరగా మంజూరు కావాలని, ముఖ్యమంత్రి, కరుణించాలనే ప్రార్థన చేసి రమేష్ బాబు ఉదయం 8 గంటలకు సీఎం, నివాసానికి చేరుకున్నారు.అక్కడ( వి వి ఐ పి.)విజిటర్స్ హాల్‌లో కూర్చుని ఉండగా, గౌరవాధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి రమేశ్ బాబును పిలిపించగా, ఉదయం 11 గంటలకు సీఎం ని,ప్రత్యక్షంగా కలిసే అవకాశం కలిగింది.సీఎం కీ నమస్కరించి,షాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసిన అనంతరం, రాష్ట్ర డీలర్ల తరపున రమేశ్ బాబు వినతి పత్రాన్ని సమర్పించారు. దానిని చిరునవ్వుతో స్వీకరించిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "మీ గురించి రాజేందర్ అన్న చాలా సార్లు చెప్పారు. మీ నాయకత్వం గురించి నాకు చాలా రోజుల నుండే తెలుసు" అని అభినందించారు.దానికి ప్రతిగా రమేశ్ బాబు మాట్లాడుతూ, మా 17,000 మంది డీలర్లు మీ మీదే ఆశలు పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే మా సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మి ఎల్లప్పుడూ మద్దతు ఇచ్చాం. గౌరవ వేతనం కోసం అందరం ఎదురుచూస్తున్నాం" అన్నారు.సీఎం, సరదాగా "మరి కమిషన్ పెంపు వద్దా?" అని ప్రశ్నించగా, రమేశ్ బాబు "అదీ పెంచాలని కోరుతున్నాం" అని అభ్యర్థించారు.అందుకు స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి పేదలకు సన్నబియ్యం అందిస్తున్నాక, డీలర్ల పట్ల గౌరవం మరింత పెరిగింది. మీ ఆశలు వమ్ము కావు. డీలర్లకు తప్పకుండా గౌరవ వేతనం ఇస్తాం. కొద్దిరోజులు ఓపిక పట్టండి. త్వరలోనే రాజేందర్ ద్వారా మిమ్మల్ని మళ్లీ ఆహ్వానించి, మీ కోరికలను నెరవేర్చుతాను" అని హామీ ఇచ్చారు.అదే విధంగా "దశల వారీగా మరిన్ని వస్తువులను సరఫరా చేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతోంది. త్వరలోనే అందరికీ మెరుగైన ఫలితాలు అందుతాయి" అని ముఖ్యమంత్రి తెలిపారు.సీఎం నోట రాష్ట్ర రేషన్ డీలర్లకు గౌరవ వేతనం మంజూరు చేస్తామని స్పష్టంగా ప్రకటించడం అత్యంత "శుభదాయకం" అని చెప్పవచ్చు.



# జాతీయ ఇంజనీర్ దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం

మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట:జాతీయ ఇంజనీర్ దినోత్సవం సందర్భంగా, మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జయంతి పురస్కరించుకొని నర్మెట్ట సెక్షన్ ఆఫీస్ ఆవరణలో ఓ%డ%యం వింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పాము సుధాకర్ (ఏఈ) శ్రీ మన్నె రాజు (సబ్ ఇంజనీర్)లను ఘనంగా సన్మానం చేశారు.తమ సందేశంలో అధికారులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ వ్యవస్థ,ముఖ్యంగా విద్యుత్ రంగం సమాజ నిర్మాణానికి ఎంతో కీలకమైనది.ఈ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ప్రతినిత్యం కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుంటూ ప్రజాసేవలో ముందుకు సాగాలి అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో లైన్ ఇన్స్ట్రక్టర్లు జన్ను స్వామి,భూక్య బాలు,మరియు లైన్ మెన్లు వెంకటయ్య,కిష్టయ్య, అసిస్టెంట్ లైన్ మెన్లు యం.రాజేందర్,డి.సురేష్, పి.హేమంత్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ లను పెంచాలంటూ ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:వికలాంగుల పెన్షన్ 4000 రూపాయల నుండి 6000 రూపాయలు పెంచాలని మరియు నేత గీత బీడీ కార్మికులు వితంతువులు వృద్ధులు ఒంటరి మహిళలకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెంచాలని కండరాల క్షీణత కలిగినటువంటి వాళ్లకు 15 వేల రూపాయలు పెంచాలని అప్లై చేసుకున్న వాళ్లకు కొత్త పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించారు అనంతరం ఎమ్మార్వో శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు ముట్టడించిన వారిలో వికలాంగుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ పోరాటం సమితి నాయకులు గుర్రంపోడు మండల ఇంచార్జ్ మేడి సైదులు సీనియర్ నాయకులు దున్న ఈదయ్య, పోలే విజయ్, నల్ల శ్రీరాములు, మల్లయ్య ఇటుకల ముత్యాలు ఇటుకల లక్ష్మి ఇందిరమ్మ సత్తమ్మ రేపాక రాములు మెగావత్ లచ్చు తదితరులు పాల్గొన్నారు



## గుండ్లగడ్డ కిష్టబావి వార్డు సమస్యలను

# పర్యవేక్షించిన ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జిల్లా కేంద్రంలోని 28 వ వార్డ్ గుండ్లగడ్డ కిష్ట బావి గ్రీన్ పార్క్ లో పాములు దోమలు విష కీటకాలు రావడంతో పార్క్ లో ఉన్న లోపల బురద,గడ్డివనంతో,చెత్త చెదారాలతో నిండి ఉంది.ఏ అధికారులు పట్టించు కోలేదు.వార్డ్ ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే గ్రీన్ పార్క్ ను సందర్శించి పరిసర ప్రాంతాల్ని పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులకు పది రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.తర్వాత కాలనీ వాసులతో మాట్లాడుతూ ఈ పార్కును ఒక అందమైన ప్రదేశంగా చేస్తానని మహిళలు వాకింగ్ చేసే విధంగా మరియు పిల్లలు ఆడుకోవడానికి కావలసిన వస్తువులు,అలాగే పార్క్ లో నీటి వసతికి ట్యాంక్,అంతేకాకుండా మీకు ఏ సమస్య ఉన్న పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# శ్రద్ధాంజలి ఘటించిన.బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న





మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కలనాగార్జున సాగర్ నియోజకవర్గం.హాలియా మున్సిపాలిటీ పరిధిలోని,శ్రీ సుమంగళి పంక్షన్ హాల్ నందు.బత్తుల తిరుపతయ్య యాదవ్ గారు ఇటీవల గుండెపోటుతో మరణించటం జరిగింది. దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న.బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నబితిరుపతయ్య దశ దిన కార్యక్రమం సందర్భంగావారి చిత్ర పటానికి పూలమాలలు వేసి,శ్రద్ధాంజలి ఘటించారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరితో పాటు.తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గౌని రాజా రమేష్ యాదవ్,నడ్డి బాలరాజు యాదవ్, ఆంజనేయులు యాదవ్,కలసాని తిరుమల్ యాదవ్,మహేష్ యాదవ్,వెంకన్న యాదవ్,చందు,గుడారి నరేష్ యాదవ్,గోవింద్ యాదవ్,కుంటిగోర్ల లింగయ్య యాదవ్,జానపాటి కోటేష్ యాదవ్,వసంత కుమార్, కోడుమూరు వెంకటరెడ్డి,బుసిరెడ్డి మట్టా రెడ్డి,గజ్జల శివారెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి, షేక్ అబ్దుల్ కరీం, పసుపులేటి నితిన్ మరియు యాదవ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం

## -ఎం ఈ ఓ నోముల యాదగిరి

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపూడ్ మండల కేంద్రంలో సోమవారం రోజున తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఎస్ జి ఎఫ్ ఎంపిక పోటీలను మండల విద్యాధికారి నోముల యాదగిరి ప్రారంభించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులు ఈనెల 17,18 తేదీలలో నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి తిరుమలగిరి సాగర్ లో జరుగుతాయని, మండల విద్యాధికారి నోముల యాదగిరి అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్ఎంఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ జి .రాగిణి, పిడీలు ఎం.నాగేశ్వరావు, శ్రీకాంత్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, పీఈటీ లు శ్రీనివాస్ రెడ్డి, మారయ్య,గుంజ సత్యనారాయణ, దీప్తి తదితరులు పాల్గొన్నారు

మన సాక్షి
గొంతుక

మంగళవారం16
సెప్టెంబర్2025

# నిర్మాణ పనులకు శంకుస్థాపన



మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా. సందర్భంగా ఆర్.టి.సి. కాలనీ, కె.సి.ఆర్. కాలనీ, పద్మావతి కాలనీ, ఆర్.కె.




గార్డెన్స్, మార్కండేయ కాలనీ, శ్రీ దుర్గానగర్, సాధనా నగర్, సాయినగర్ మరియు భవానీనగర్ ప్రాంతాలలో మొత్తం రూ.186.50 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ , మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ "నగరంలోని ప్రతి కాలనీకి ప్రాధాన్యత ఇచ్చి సమగ్ర అభివృద్ధి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. పౌరుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతుల విస్తరణకు కృషి చేస్తున్నాం. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యేలా సమర్థవంతమైన ప్రణాళికతో పనులు చేపడుతున్నాం" అని తెలిపారు.

# పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధమే



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:పెన్షన్లు పెంచాలని, ఇప్పుడి వరకు దరఖాస్తు చేసుకున్న పెండింగ్ పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి లో భాగంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య పాల్గొనిమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు 6వేల పెన్షన్, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులకు 4వేలు పెన్షన్ పెంచుతామని చెప్పి నేటికీ 22 నెలలు గడుస్తున్న పెన్షన్లు పెంచకపోవడం ఏంటనిప్రశ్నించారు. అదేవిధంగా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని సంవత్సరాలకు కొద్ది పెండింగ్లో ఉన్న పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధం చేయడానికి పెన్షన్ దారులు సిద్ధంగా ఉన్నారని, తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు పెన్షన్లు పెంచకపోతే పెన్షన్ దారుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి పెన్షన్లు పెంచాడని గుర్తు చేశారు. ప్రతి నెల ఒకటో తారీకునే పెన్షన్లు ఇస్తున్నాడని, చంద్రబాబు నాయుడుని అభినందించారు.రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు ని చూసి నేర్చుకోవాలని గుర్తు చేశారు. ఇప్పటికైనా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ మంచాల మండల అధ్యక్షులు అశ్వాల బాలరాజ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్నాటి సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జంగయ్య, విహెచ్పిఎస్ సీనియర్ మండల నాయకులు చీర దానయ్య చేయూత పింఛన్దారుల హక్కుల పోరాట సమితి నాయకురాలు రావుల అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు ఎమ్మెల్యే.

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// రామగుండం కార్పొరేషన్ ఏరియా సందర్భంగా హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థినులు తీసుకుంటున్న భోజనం నాణ్యతను పరిశీలించి, వారి సమస్యలు, అవసరాలు గురించి విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడారురామగుండం ఈ రోజు హాస్టల్ తనిఖీలో భాగంగా విద్యార్థినుల కోసం అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిశీలించిన ఎమ్మెల్యే , ప్రస్తుతం హాస్టల్‌లో బెడ్స్ కొరత ఉన్న విషయాన్ని గమనించి, ప్రతి విద్యార్థినికి తగినట్లుగా కొత్త బెడ్స్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా రానున్న రోజుల్లో హాస్టల్‌లో మరిన్ని సదుపాయాలను అభివృద్ధి చేసి, విద్యార్థినులకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

విద్యార్థినులు ఇచ్చిన సూచనలను శ్రద్ధగా విని, వారి భవిష్యత్తు కోసం ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ కార్యక్రమం పట్ల తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో హాస్టల్‌లో పరిశుభ్రత, భోజనం నాణ్యత, సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖాధికారులు, హాస్టల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు...




## 14 నెలలుగా జీతం ఇవ్వక పోతే బ్రతికేదేలా

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో స్వీపర్ గా పనిచేస్తున్న మైలారం అచ్చమ్మ తనకు గత 14 నెలలుగా ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయ అధికారులు జీతం ఇవ్వడం లేదని, వెంటనే తనకు జీతం వచ్చేలా చూడాలని కోరుతూ, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంత రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాయిత మహిళ మైలారం అచ్చమ్మ మాట్లాడుతూ తాను గత ఆరు సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వీపర్గా పనిచేస్తూ ఆఫీస్ శుభ్రపరచడం,కప్పులు కడగడం,మరుగుదొడ్లు కడగడం అన్ని పనులు తాను ఒక్క వ్యక్తియే చేసేదానిని ఆమె అన్నారు. తాను ఇంత చాకిరి చేసిన కొత్తగా వచ్చిన అధికారి నీకు ఇంత జీతం అవసరం లేదని, ఇంకా తక్కువ జీతానికి చేయాలని చెప్పడం, అప్పటినుండి ఇప్పటివరకు 14 నెలలుగా ఒక్క రూపాయి కూడా జీతం ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించింది. తన ఆరోగ్య రీత్యా అనేక సమస్యలు ఉన్నాయని ఆర్థికంగా తన కుటుంబం దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటుందని, చాలీచాలని జీతంతో పనిచేస్తుంటే సంవత్సరానికి పైగా తన జీతం నిలుపుదల చేస్తే తన కనీస అవసరాలు తీర్చుకోలేక, అప్పులు చేస్తు నానా ఇబ్బందులు పడుతున్నానని ఆవేదన వ్యక్తం చేసింది. వెంటనే తనకు జీతం వచ్చేలా అధికారులను వేడుకుంటున్నట్లు తెలిపింది. స్పందించిన ఆర్డీవో వారంలోగా సమస్య పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్, బిజెపి నాయకులు ఆడెపు రాఘవేందర్,జెనిగే శ్రీనివాస్, మైలారం శివకుమార్,ఆకుల సంతోష్ కె శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాస్టర్ అఫ్ సోషల్ వర్క్ లో గోల్డ్ మెడల్ సాధించిన గూడూరు స్పందన

మన సాక్షి గొంతుక ప్రతినిధి నల్గొండ జిల్లానల్గొండ మహాత్మగాంధీ విశ్వవిద్యాలయం 4వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్శ్రీ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా మాస్టర్ అఫ్ సోషల్ వర్క్ లో గోల్డ్ మెడల్ సాధించిన దీపకుంట గ్రామానికి చెందిన గూడూరు స్పందన కి సన్నితుల సమక్షంలో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్స్ మానుపాటి. బిక్షమయ్య సుజాత వీసం నాగరాజు పూర్ణ తదితరులు వున్నారు.




## ఘనంగా ఇంజనీర్స్ డే...

మన సాక్షి గొంతుక/తొర్రూరు సెప్టెంబర్ 15. తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సోమవారం దేశ అభివృద్ధికి కీలక పాత్ర వహించిన ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ జయంతి సందర్భంగా డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయంలో డి . ఈ .ఏ డి ఇ లు ఏ.ఈ లను వాసవి క్లబ్ అధ్యక్షులు చిదురాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ.. ప్రజలకు నిత్య అవసరాలలో ముఖ్యమైనది విద్యుత్, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగులను సత్కరించడం జరిగిందని అన్నారు. ఏ డి ఈ అదేవిధంగా మిగతా అధికారులు మాట్లాడుతూ మా యొక్క సేవలను గుర్తించి వాసవి క్లబ్ అధ్యక్షులు,సభ్యులు సత్కరించడం మాపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఆర్ సి బిజ్జాల అనిల్ కుమార్,రీజియన్ కార్యదర్శి చౌడారపు రాము, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు , వైస్ ప్రెసిడెంట్ మహంకాళి వెంకటేశ్వర్లు , కోశాధికారి గోపారపు నిరంజన్, తాటికొండ సదాశివరావు, డి ఈ బోగెం రవి ,ఏ.డి ఈ. సి హెచ్ ఎస్ చలపతిరావు,అసిస్టెంట్ అడిషనల్ ఇంజనీర్ బైటి చంద్రం, లోక్నాథ్ రెడ్డి , ఏ.ఈ అన్న బత్తుల రమేష్ బాబు, పంజాల సుధాకర్ ,నెల్లుట్ల సింధు, జొన్నల మహేష్,సబ్ ఇంజనీర్, షేక్ జహూర్ పాషా ,దామెర యాదగిరి ,గుగులోతు తరుణ్, సయ్యద్ మహ్మద్, తదితరులు పాల్గొన్నారు

# సీఎస్ఆర్ నిధులతో మోఢీ కానుక

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు సిఎస్ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్ పేరిట కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ చేస్తున్న కార్యక్రమంలో భాగంగా



ముస్తాబాద్ మండలం బంధనకల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 33 సైకిల్లను పంపిణీ చేశారు.బీజేపీ మండల అధ్యక్షులు సౌల్లక్రాంతి కుమార్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్,మాజీ మండల అధ్యక్షులు కస్తూరి కార్తీక్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మహేశ్వరి శక్తి కేంద్రం ఇన్చార్జి రాజు, బూత్ అధ్యక్షులు అగ్రహారం శేఖర్ చల్ల శ్రీకర్ పడిగే మహేష్ సీనియర్ నాయకులు కస్తూరి గాల్ రెడ్డి కరెడ్ల రమేష్ రెడ్డి తుపాకుల రవీందర్ గౌడ్ గడ్డం శ్రీనివాస్ గౌడ్ పాతూరి రామిరెడ్డి నవీన్ శ్రీకాంత్ శ్రీనివాస్ శేఖర్ తిరుమలేష్ వంశీ తదితర నాయకులు పాల్గొన్నారు.